بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 03.11.2017 (TELUGU)**

**త్యాగపు ఉదాహరణలు అహ్మదీయుని ప్రత్యేకత మాత్రమే. చిన్నపిల్లలైనా లేదా పెద్దవారైనా కావచ్చును. ప్రపంచములో ఏ కోణములో యున్నవారైనా కావచ్చును. అల్లాహ్ తఆలా కొరకు త్యాగములు చేయు ఉత్సాహము, స్ఫూర్తి కలిగినవారు, తమ ప్రతిజ్ఞలను నెరవేర్చు ఇటువంటి పిల్లలు పెద్దలు ప్రళయ దినము వరకు జమాఅత్‌లో జన్మించుచుందురు గాక!**

**తహ్రీకె జదీద్ నూతన సంవత్సర శుభ ప్రకటన**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.11.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని 93వ సూక్తిని పఠించిరి.

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰہَ بِہٖ عَلِیۡمٌ۔

అనగా అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించునంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును.

అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో ప్రస్తావించిన అంశమును అందరికంటే ఎక్కువ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వ్యక్తపరచిరి. వారు తమ ధనము, తమ ప్రాణము, తమ సమయము ధర్మము కొరకు త్యాగము చేసిరి. “అత్యంత ప్రీతికరమైన పుణ్యము”ను వారు వాస్తవ రీతిలో అర్థము చేసుకొనిరి. పుణ్యములోని అతి గొప్ప స్థాయిని అర్థము చేసుకొని దానిని పొందుటకు ప్రయత్నించిరి. నిష్టాపరతకు మహా ప్రామాణికమిది. ఇది సత్ప్రవర్తనల గొప్ప స్థాయి. ఇది ధన త్యాగములోని గొప్ప స్థాయి. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఇది గొప్ప స్థాయి. ఒక కథనములో ఇట్లు గలదు. ఈ సూక్తి అవతరించినప్పుడు హజ్రత్ అబూ తల్హా రజియల్లాహు అన్హు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నా ఆస్తులలో అన్నిటికంటే ఎక్కువ ఇష్టమైనది నాకొక తోట గలదు. నేడు దానిని నేను దైవ మార్గములో దానము చేయదలచితిని. అనచరుల ప్రమాణికమిట్లు యుండెను. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము అన్ని రకాల త్యాగముల భావన అందరికంటే ఎక్కువ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసను విశ్వసించేవారికి గలదు. దీనిని అందరి కంటే ఎక్కువ ఆచరణరూపంలో అహ్మదీయులే వ్యక్తపరచుచున్నారు. నేడు ప్రపంచములో ధనమును ప్రోగు చేసుకొను పరుగు పందెం కొనసాగుచున్నది. కనుక అహ్మదీయులలోని ఒక పెద్ద సంఖ్యకు ధన త్యాగము వైపు సూచించవలసిన అవసరమున్నది. తద్వారా వారు తమ ధనమును సమర్పించెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వరసుగా మనకు అందించిన శిక్షణ ఫలితమే ఇది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రపంచములో మానవుడు ధనమును ఎంతగానో ప్రేమించును. స్వపములో తన కాలేయము తీసి మరొకరికి ఇచ్చినచో ధనమని స్వప్నార్థ శాస్త్రములో వ్రాసి యున్నది. అందుకే నిజమైన నిష్టాపరత, విశ్వాసమును పొందుటకు ఇట్లనబడెను. لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ అనగా అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు పుణ్యమును పొందలేరు. ఎందుకనగా దైవ ప్రాణులతో సానుభూతి, మంచి వ్యవహారములో అధికంగా ధనమును ఖర్చు చేయవలసి యుండును. మానవజాతి పట్ల సానుభూతి విశ్వాసములోని రెండవ భాగము. ఇది లేనిదే విశ్వాసము సంపూర్ణము, బలమైనది కాజాలదు. ప్రజా హక్కులు విశ్వాసములోని ఒక భాగము. ఇది లేనిదే విశ్వాసము సంపూర్ణము కాజాలదు. మానవుడు త్యాగము చేయనిదే ఇతరులకు ఎలా ప్రయోజనము కల్పించగలడు. ఇతరులకు లాభము, మేలు కల్పించుటకు త్యాగము తప్పనిసరి. ఈ సూక్తిలో ఈ త్యాగము, మార్గదర్శనమునే బోధించబడెను. ధనమును దైవమార్గములో వినియోగించుట కూడ మానవుని అదృష్టము, నిష్టాపరత ప్రామాణికము.

అబూబకర్ రజియల్లాహు అన్‌హు త్యాగ ప్రామాణికము ఎట్లుండెననగా ధర్మమునకు అవసరమున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపునివ్వగా వారు తమ గృహములోని సామాగ్రిని మొత్తం సమర్పించిరి.

ఈ స్ఫూర్తి, ప్రామాణికమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనలో ఏర్పరచదలచిరి. అల్లాహ్ తఆలా మార్గములో మానవుడు తన ప్రియమైన వస్తువును ఖర్చు చేసినచో నేను పెంచి ఇస్తానని అల్లాహ్ తఆలా తెలిపెను. ఏడు వందల రెట్లు కూడ ఇవ్వగలను. అంత కంటే ఎక్కువ కూడ ఇవ్వగలను. అహ్మదీయులు ఈ త్యాగములు చేయుచునప్పుడు అల్లాహ్ పెంచునని, మాతో కూడ ఇలాగే వ్యవహరించునని వారికి నమ్మకముండును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశమును పాటించుచు అహ్మదీయులు ఖర్చు చేస్తారు. వారిట్లు తెలిపిరి. పవిత్రమైన ఆదాయములోని ఒక్క ఖర్జూరమును ఖర్చు చేసినచో అల్లాహ్ తఆలా దానిని కుడి హస్తముతో స్వీకరించును. అల్లాహ్ తఆలా పవిత్రమైన దానినే స్వీకరించును. అది ఖర్జూరమునకు సమానమైనను అల్లాహ్ తఆలా దానిని పెంచును. తుదకు అది పర్వతమునకు సమానమగును. ఉదా॥ మీలోని ఒకరు చిన్న దూడను పెంచును. తుదకు అది పెద్ద పశువగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేటి యుగంలో మనము వీటిని చదివినప్పుడు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను విన్నప్పుడు ఇవి పాత కథలు మాత్రమే కావు. నేడు త్యాగములు చేయువారు వీటిని అనుభవించుచుందురు. ఇలా త్యాగములు చేయుచున్న వారి విశ్వాసము కూడ పెరుగును. వారి వనరులు కూడ పెరుగును. కొన్ని సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును.

ఆఫ్రికాలోని ఒక దేశమైన కేమరూన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసెను. అక్కడి ముఅల్లిమ్ అబూబకర్ ఇట్లు వ్రాసిరి. అబ్దుల్లాహ్ అయిన ఒక అహ్మదీ గత సంవత్సరములో నిరుద్యోగిగా యుండిరి. పరిస్థితులు ఎంతగా క్షీణించి యుండెననగా తమ కుటుంబ పోషణ కూడ కష్టమయ్యెను. ఒక సారి జుమా నమాజ్ కొరకు వచ్చిరి. జుమా నమాజ్ తరువాత కార్యదర్శి గారు తహ్‌రీకె జదీద్ గురించి ప్రకటన చేసిరి. అప్పుడు అబ్దుల్లాహ్ గారి జేబులో పది వేల ఫ్రాంక్ సీఫా యుండెను. ప్రకటన వినగానే వారు ఆ నగదు మొత్తం తహ్‌రీకె జదీద్‌లో చెల్లించిరి. కొన్ని రోజుల తరువాత మరల కేంద్రమునకు వచ్చి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నా చందా స్వీకరించెను. ఒక వారములోపే ఒక ప్రైవేట్ కంపనీలో నాకు ఉద్యోగము లభించినది. ఒక లక్ష రూ॥ల ఫ్రాంక్ సీసా నా జీతము నిర్ణయించబడెను. అది నా చందా కంటే పది రెట్లు ఎక్కువ. ప్రతి వారం నాకు లభించును. ఇది అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము. కనుక నేను మొదటి జీతము చందాలో జమాఅత్‌నకు ఇచ్చుచున్నాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వీరు నిరుపేదలు. అల్లాహ్ తఆలా వీరికి ఎలాంటి అనుభవములు చూపుచున్నాడు. ఎలా శుభములు అందించుచున్నాడు. మరో ఉదా॥ గలదు.

ఆఫ్రికాలోని కాంగో బ్రాజీల్ దేశమునకు చెందిన ఒక నూతన అహ్మదీ దావూద్ గారున్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన కనీసం ప్రతి శుక్రవారము అహ్మదియ్య మస్జిద్ రాగలరని వారికి సూచించబడెను. వారు క్రమం తప్పకుండా జుమా కొరకు రావడం మొదలు పెట్టిరి. ఒక రోజు జుమా తరువాత వ్యక్తిగత భేటిలో ధన త్యాగపు ప్రాముఖ్యత గురించి చెప్పబడెను. మీకు అల్లాహ్ తఆలా అందించిన దానిలో కొంచమైనా దైవ మార్గములో సమర్పించగలరు. దానిని అల్లాహ్ తఆలా పెంచి ఇచ్చును. ముబల్లిఘ్ గారిట్లనిరి. వారికి నేను తిరుగు కిరాయా కూడ ఇచ్చి పంపి వేసితిని. ఒక వారం తరువాత జుమా కొరకు వచ్చిరి. చాలా సంతోషముగా కనిపించుచుండిరి. కారణము అడుగగా ఇట్లనిరి. గత శుక్రవారము చందాల గురించి పిలుపునిచ్చిరి. నేను వంద ఫ్రాంక్ సీసా చందాలో చెల్లించితిని. చందా ఇచ్చిన తరువాత నేను ఇంటికి చేరుకోగా ఒక పొరుగు వ్యక్తి వచ్చి నా చేతిలో నాలుగు వేల రూ॥ ఫ్రాంక్ సీసా పెట్టి పోయిరి. గత కొద్ది మాసముల నుండి వారు మా ఇంటి ఆవరణలో పొయ్యి కట్టెలు పెట్టియుండిరి. చందా ఇచ్చి నేను ఇంటికి చేరుకోగానే నలభై రెట్లు పెంచి అల్లాహ్ తఆలా నాకిచ్చినందుకు నాకు చాలా సంతోషము కలిగెను.

ఇలాగే తన్జానియా అమీర్ గారిట్లు వ్రాసిరి. క్రొత్తగా బైఅత్ చేసిన ఉబైద్ గారిట్లు తెలిపిరి. నేనొక భవన నిర్మాణ కూలీని. ఐదు నెలల నుండి నాకెలాంటి పనులు దొరకడం లేదు. చాలా ఇబ్బందికర పరిస్థితులుండెను. భార్యా, పిల్లలు కూడ చాలా కష్టపడుచుండిరి. ఒక రోజు ముఅల్లిమ్ గారు చందా గురించి పిలుపునిచ్చిరి. ఒక రోజు

కష్టముగా భార్యా పిల్లలకు ఆహారము పెట్టగలిగేంత నగదు మాత్రమే నా వద్ద యుండెను. దైవ మార్గములో చందా ఇచ్చినచో అల్లాహ్ తఆలా శుభము కలిగించునని ముఅల్లిమ్ గారు చెప్పినట్లు ఆ నగదు చందాలో చెల్లించాలని నేను నిర్ణయించుకొంటిని. కనుక అలాగే చేసితిని. అనంతరం నా పిల్లలు ఏమి భుజిస్తారని నాకు ఆలోచన కలిగెను. ఇది నేను ఆలోచించుచుండగానే ఒక చోట నిర్మాణ పనులు జరుగుచున్నాయని, వెంటనే అక్కడికి వెళ్లి కొలతలు తీసుకోవాలని నాకు సందేశమందెను. వెంటనే కూలీగా నాకు కొంత నగదు ముందస్తుగా ఇవ్వబడెను. ఐదు నెలల నుండి నేను చాలా ఇబ్బందిని ఎదుర్కొంటుండిని. దైవ మార్గములో ఇవ్వగానే శుభముల ద్వారములు తెరుచుకున్నాయని నేను చాలా ఆశ్చర్యానికి గురైతిని. నేను దైవ మార్గములో చెల్లించగానే నా పరిస్థితులు మారిపోయినవి. ఇక ముందు నేనెప్పుడు చందా చెల్లించడంలో వెనుకాడను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నూతన అహ్మదీయులకు కూడ అల్లాహ్ తఆలా ఇటువంటి అనుభవములు చూపుచున్నాడు.

ఆఫ్రీకాలో ఒక దేశము మాలీ గలదు. అక్కడి ఒక వ్యక్తి లాసీనా గారిట్లు తెలిపిరి. మూడు నాలుగు సంవత్సరముల క్రితం నేను బైఅత్ చేయు అనుగ్రహము పొందితిని. నేను నా సాధారణ ఆదాయములోని ఐదు వందల ఫ్రాంక్ సీఫా చందాలో చెల్లించితిని. వారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్‌లో చేరి, చందాలు చెల్లించక ముందు వ్యాపారము మంచిగా లేకుండెను. కాని చందా శుభము వలన అల్లాహ్ తఆలా వ్యాపారములో అసాధారణ శుభము కలిగించెను. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ఇప్పుడు వసియ్యత్ కూడ చేసిరి. ఐదు వందల బదులు ఇప్పుడు 35 వేల సీఫా నెలవారీగా ఇచ్చుచున్నారు. వారి వ్యాపార పెరుగదలను చూచి జమాఅత్ వీరికి ఆర్థిక సహాయము అందించుచున్నదని అహ్మదియేతర మిత్రులు భావిస్తారు.

ఫ్రాన్స్ నుండి ఒక క్రొత్త అహ్మదీ హంజా గారిట్లనిరి. బైఅత్ చేసిన తరువాత జమాఅత్‌లో చందా వ్యవస్థ గురించి నాకు తెలిసెను. అప్పుడు నా పరిస్థితులు చాలా బలహీనంగా యుండెను. చందాలో ఎన్నో శుభములు గలవు, బదులుగా అల్లాహ్ తఆలా ఎన్నో రెట్లు పెంచి తిరిగిచ్చునని నాకు కొందరు అహ్మదీ మిత్రులు తెలిపిరి. అప్పుడు నా వద్ద 60 యూరోలుండెను. అల్లాహ్ తఆలా మార్గములో చందా ఇస్తానని నేను భావించితిని. చందా ఇచ్చి కొన్ని రోజులు గడవగానే నా బ్యాంక్ స్టేట్‌మెంట్ నా ఇంటికి వచ్చెను. నా ఖాతాలో ఎక్కడి నుండో ఆరు వందల యూరోలు జమ అయినట్లు నేను చూచితిని. ప్రభుత్వము నాకు ఆరు వందల యూరోలు గతములో ఇవ్వవలసి యుండెను. కాని రికార్డు లేనందున ఆలస్యమైదని తెలిసెను. నేను చందాలో ఇచ్చిన నగదును అల్లాహ్ తఆలా ఎన్నో రెట్లు నా ఊహకందని విధముగా పెంచి నాకు తిరిగిచ్చెను.

ఇండియా బెంగళూరులో ఒక విధేయుడైన నవయువకుడు నిరుద్యోగిగా యుండెను. ఉద్యోగము లేనందున తమ ఇంటి ఖిస్తు కూడ చెల్లించలేక పోతుండిరి. తహ్‌రీకె జదీద్ ఇన్స్‌పెక్టర్ గారిట్లు తెలిపిరి. నేను వారింటికి వెళ్లితిని. కాని కార్యదర్శి వారి పరిస్థితులు నాకు తెలిపినందున నేను మౌనము పాటించుచు ఏమియును మాట్లాడలేదు. మీరేదో మాట్లాడదలచితిరని వారు స్వయముగా నన్ను అడిగిరి. నాకు మీ పరిస్థితులు పూర్తిగా తెలియనందున ఒక లక్ష రూపాయలు తహ్‌రీకె జదీద్‌లో వాగ్దానము వ్రాయాలని నేను చెప్పదలచితిని. కాని నాకిప్పుడు మీ పరిస్థితులు తెలిసినందున నేను మౌనము పాటించితిని. ఇప్పుడు మీరు మీ స్థోమతి ప్రకారము వ్రాయించండి. మీరు ఒక లక్ష రూ॥లు వ్రాసుకోండని వారనిరి. నేను అల్లాహ్‌నే నమ్ముదెను. ఇన్ షా అల్లాహ్ చెల్లిచెందను కూడ. అనంతరం అల్లాహ్ తఆలా కరుణించెను. ఉద్యోగము మరల లభించెను. చాలా మంచి ఉద్యోగము. గత సంవత్సరం ఈ సంవత్సరం రెండు సంవత్సరముల చందా కూడ చెల్లించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదీయులలో అధికులు దీనిని అర్థము చేసుకొనియున్నారు. ఇది ఇస్లాం ప్రచారమును పూర్తి చేయు కాలము. ఇందుకు అల్లాహ్ తఆలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను పంపెను. వివిధ భాషలలో పవిత్ర ఖుర్ఆన్ ప్రచురణ, అనువాదముతో ఇది పూర్తి అగుచున్నది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల ప్రచురణ, జమాఅత్ లిటరేచర్ ద్వారా అగుచున్నది. మస్జిదులు నిర్మించబడుచున్నవి. మిషన్ హౌజెస్ నిర్మించబడుచున్నవి. ధార్మిక విశ్వవిద్యాలయముల ద్వారా సేవ చేయబడుచున్నది. ఈ విషయములన్నియు అహ్మదీయులకు తెలిసినప్పుడు ధన త్యాగము కూడ

అవసరమున్నదని భావించుచు వారు ధన త్యాగము చేస్తారు. అల్లాహ్ తఆలాపై నమ్మకమున్న వాకి త్యాగముల బదులు అల్లాహ్ తఆలా ఈ ప్రపంచములోనే కరుణించును. పరలోకములో కూడ కరుణించును. ఎక్కడైనా లోపము యున్నచో నిర్వహకుల ద్వారా ప్రజలకు సూచించబడలేదని తెలియును. దృష్టి సారించుట కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. చాలా మందిని చందా అడగరు. ప్రతి బలహీన సోదరున్ని చందాలో చేర్పించగలరు. పరస్పరం సూచించగలరు. సూచించబడినచో ప్రజలకు శ్రద్ధ కలుగును.

నవంబర్‌లో తహ్‌రీకె జదీద్ క్రొత్త సంవత్సరం ప్రకటించబడును. నేడు నేను తహ్‌రీకె జదీద్ 84వ సంవత్సర ఆరంభమును ప్రకటించుచున్నాను. గత సంవత్సరములోని కొన్ని వివరములు తెలుపుతాను. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారము తహ్‌రీకె జదీద్ ధన త్యాగములో ఒక కోటి 25 లక్షల 80 వేల పౌండ్ల త్యాగము చేయు అనుగ్రహము లభించెను. అల్‌హందులిల్లాహ్. ఈ వసూలు గత సంవత్సరం కంటే 15 లక్షల 43 వేల పౌండ్లు అధికం. మొత్తమ్మీద పాకిస్తాన్‌ను మినహాయించి జర్మని ఒకటవ, ఇంగ్లాండ్ రెండవ, అమెరికా మూడవ, కెనడా నాలుగవ, భారత్ ఐదవ, ఆస్ట్రేలియా ఆరవ, ఇండోనేషియా ఏడవ, ఎనిమదివ మిడిల్ ఈస్ట్, తొమ్మిదవ మిడిల్ ఈస్ట్, ఘూనా పదవ స్థానము పొందెను. (అనంతరం చందా చెల్లింపుల ప్రకారము పది దేశముల మొదటి పది జమాఅతులను తెలిపిరి.)

ఇండియాలోని మొదటి పది జమాఅతులు ఇట్లు గలవు. కేరళ, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పంజాబ్, బంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర. మొదటి పది పెద్ద జమాఅతులు: కాలికట్ (కేరళ), పత్తాపిరియమ్ (కేరళ), ఖాదియాన్ (పంజాబ్). హైద్రాబాద్ ( తెలంగాణ), కలకత్తా (బంగాల్), కెన్నానూర్ టౌన్, పైంగాడి, మాథోటమ్, కరులాయి.

వీరందరి ధనము, ప్రాణములలో అనంత శుభములు కలుగాలని హుజూరె అన్వర్ దుఆ చేసిరి. దీని తరువాత నేను సంక్షిప్తముగా ఒక ఉద్యమము గురించి తెలుపదలచితిని. యు.కె.కొరకు సాధారణము కాగా మిగతా ప్రపంచములో స్థోమతి కలిగినవారి కొరకు గలదు. గత రెండు సంవత్సరముల క్రితం మస్జిద్ బైతుల్ ఫుతూహ్ అగ్ని ప్రమాదానికి గురయ్యెను. దాని పునర్నిర్మాణము గురించి చాలా పెద్ద ప్రణాళిక గలదు.

ఇంతకు ముందు పాల్గొనని వారు ఇప్పుడు తప్పక పాల్గొనవలెను. తమ వాగ్దానములను మూడు సంవత్సరముల లోపు చెల్లించుటకు ప్రయత్నించగలరు. కాని మూడవ భాగము మొదటి సంవత్సరములోనే తప్పక చెల్లించగలరు. అల్లాహ్ తఆలా కరుణించుగాక! ఈ ప్రణాళికను పూర్తి చేయుటకు యు.కె. జమాఅత్‌ను అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఆదిల్ హమూద్ నాఖూజ ఆఫ్ యమన్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి వారి సద్గుణములను ప్రస్తావించిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................